సాక్షి ఖమ్మం
శుక్రవారం । 6 । అక్టోబర్ । 2023



... సంక్షేమం, భరోసా

అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. 8లో



తెరపైకి మళ్లీ 'చెత్త' సమస్య..

ఖమ్మం జిల్లా కేంద్రంలోని డంపింగ్ యార్డులో మంటలు చెలరేగగా స్థానికులు వాహనాలను అడ్డుకుని ఆందోళనకు దిగారు. 10లో

వాతావరణం

గరిష్ఠం / కనిష్ఠం
35° / 21°

జిల్లా అంతటా శుక్రవారం గరిష్టస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. మధ్యాహ్నం తర్వాత ఎండ మరింత పెరుగుతుంది.

న్యూస్‌రీల్

ఓటరు జాబితాలో తప్పులు

తనిఖీలో గుర్తించిన కలెక్టర్ గౌతమ్



ఓటరు జాబితా పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

కూసుమంచి: ఎన్నికల విధుల్లో ఉద్యోగులు నిర్ల క్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ వీ.పీ.గౌతమ్ హెచ్చరించారు. కూసుమంచి తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం తనిఖీ చేసిన ఆయన రికార్డులు పరిశీలించారు. ఆత ర్వాత తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీఓ రమాదేవితో కలిసి కూసుమంచి ఉన్నత పాఠ శాల పోలింగ్ కేంద్రంలో జాబితాను పరిశీలిం చారు. అక్కడి జాబితాలోని పేర్లను బీఎల్‌ఓల ద్వారా తెలుసుకున్న ఆయన కొందరు మరణిం చినా బతికి ఉన్నట్లు, బతికిన వారి పేర్లు మర ణించినట్లుగా పొందుపర్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా క్షేత్రస్థాయిలో పరిశీలిం చిన తప్పులు సరిచేయాలని, లేనిపక్షంలో చర్య లు తప్పవని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులు వెంటనే మొద లుపెట్టాలని హెచ్‌ఎంకు సూచించారు. సర్పంచ్ చెన్నా మోహన్‌రావు, తదితరులుపాల్గొన్నారు.

రూ.80 వేలు రికవరీ, రూ.13 వేల జరిమానా



రికార్డులు తనిఖీ చేస్తున్న ఏపీడీ శిరీష

చింతకాని: ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్‌డీఏ ఏపీడీ శిరీష సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదికను గురు వారం నిర్వహించారు. 2020 డిసెంబర్ 1వ తేదీ నుంచి ఈ ఏడాది మార్చి 30 వరకు చేసిన చేసిన పనులను తనిఖీ చేసిన ఉద్యోగులు సమ ర్పించిన నివేదికలు పరిశీలించారు. ఈమేరకు కొలతల్లో తేడాతో కూలీలకు అదనంగా చెల్లిం చిన రూ.80వేలను రికవరీ చేయడంతో పాటు రూ.13వేల జరిమానాను ఈజీఎస్ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శుల నుంచి వసూ లు చేయాలని ఏపీడీ ఆదేశించారు. ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, ఈజీఎస్ జిల్లా విజిలెన్స్ అధికారి వేణుమాధవ్, ఎంపీడీఓ శ్రీనివాస రావు, ఎంపీఓ మల్లెల రవీంద్రప్రసాద్, వైస్ ఎం పీపీ గురిజాల హన్మంతరావు, ఈజీఎస్ ఏపీఓ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదుకు ఇంకా అవకాశం

అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



పార్టీల నేతలకు ఓటర్ల జాబితా పెన్‌డ్రైవ్‌లు అందజేస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్

ఖమ్మం సహకారనగర్: ఈనెల 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండి, ఓటరు జాబితాలో పేర్లు లేని వారు ఓటరుగా నమోదు కోసం ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేసుకోవచ్చని అదనపు కలెక్టర్ డి. మధు సూదన్‌నాయక్ వెల్లడించారు. కలెక్టరేట్‌లో గురువారం ఆయన రాజకీయ పార్టీల నాయకు లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తాజాగా విడు దల చేసిన తుదిజాబితా ప్రకారం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 11,96,293 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటర్ల జాబితాను కలెక్టరేట్, ఆర్‌డీఓ, తహసీల్దార్ కార్యాలయా ల్లోనే కాక అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజల కు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. జిల్లాలోని 822 ప్రాంతాల్లో 1,455 పోలింగ్ కేం ద్రాలు ఏర్పాటుచేశామన్నారు. కాగా, ఇంకా అర్హులైన ఎవరైనా ఉంటే ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీల నాయకులు అవగాహన కల్పించాలని సూచించారు. కలెక్టరేట్ ఎన్నికల విభాగం ఉద్యోగులు రాంబాబు, హుస్సేన్, వివిధ పార్టీల నాయకులు పసునూరి శ్రీనివాస్, విద్యాసాగర్, పొన్నం వెంకటేశ్వరరావు, లింగ బోయిన సతీష్, కె.కరుణాకర్, సీహెచ్.నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వం.. రామయ్య నిత్యకల్యాణం

భద్రాచలం: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారి నిత్యకల్యాణ వేడుక గురువారం నేత్రపర్వంగా సాగింది. తెల్లవారుజామున గర్భ గుడిలో స్వామివారికి సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. అనంతరం స్వామివారిని బేడా మండపంలో కొలువుదీర్చి విశ్వక్సేన పూజ, పుణ్యావాచనం చేశారు. స్వామివారికి కంకణధారణ, యజ్ఞోప వీత ధారణ, అమ్మవారికి కంకణధారణ, యోక్త్ర ధారణ గావించి నిత్యకల్యాణ ఘట్టాన్ని అర్చకు లు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ఎవరెవరు... ఇంకెప్పుడు?!

కాంగ్రెస్‌లో టికెట్.. టెన్షన్

- ఢిల్లీ, హైదరాబాద్ చుట్టూ ఆశావహుల ప్రదక్షిణలు
- పాలేరులో ఓ పక్క తుమ్మల, ఇంకో పక్క పొంగులేటి ప్రచారం
- మిగతా చోట్ల 'గడపగడపకూ కాంగ్రెస్'తో ప్రజల్లోకి నేతలు
- ముఖ్య నేతలు పోటీ చేసే స్థానాలపై అస్పష్టత
- సీపీఎం, సీపీఐ పొత్తుపై తొలగని ప్రతిష్టంభన



రేపోమాపో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందన్న ప్రచారం.. ఇంకోపక్క కాంగ్రెస్ – కమ్యూనిస్టుల పొత్తుపై ఢిల్లీ స్థాయిలో సూత్రప్రాయంగా అంగీకారం కుదిరిందన్న సమాచారం.. అయినా టికెట్లు ఖరారు కాకపోవడంతో 'హస్తం' ఆశావహుల్లో ఆందోళన నెలకొనగా, టికెట్ ఖరారు చేసుకునేందుకు ఢిల్లీ, హైదరాబాద్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇంకొందరు నేతలు గడపగడపకూ కాంగ్రెస్ పేరిట నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు. కాగా, కాంగ్రెస్‌లో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏ నియోజకవర్గం నుంచి బరిలో ఉంటారనేది తేలకున్నా ఇద్దరూ పాలేరులో జోరుగా ప్రచారం చేస్తున్నారు. – సాక్షిప్రతినిధి, ఖమ్మం

భారీగా ఆశావహులు..

మునుపెన్నడూ లేనివిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా లో కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య సెంచరీ దాటింది. పది నియోజకవర్గాలకు 120 మంది వరకు దరఖాస్తు చేసుకోగా నియోజకవర్గానికి ఒక రిద్దరు అభ్యర్థులతో రాష్ట్ర స్థాయిలో జాబితా సిద్ధం చేసినా ఢిల్లీలో సెంట్రల్ స్క్రీనింగ్ కమిటీ భేటీల్లో టికెట్ల ఖరారుకు సమయం పడుతోంది. ఈ క్రమాన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశావహులు టికెట్ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. జనరల్ స్థానాల కన్నా రిజర్వ్‌డ్ స్థానాల్లో టికెట్ ఆశిస్తున్న వారు అత్యధికంగా దరఖాస్తు చేసుకున్నారు. ఇల్లెం దు, వైరా, పినపాక, అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల్లో టికెట్ల కోసం నేతలు పాట్లు పడు తున్నారు.


జనరల్ స్థానాలపై చర్చ..

ఉమ్మడి జిల్లాలోని మూడు జనరల్ స్థానాల్లో ఖమ్మం తరఫున పోటీ చేసేది ఎవరనే అంశంపై చర్చ సాగుతోంది. మధిర, భద్రాచలం సీట్లు సీఎల్పీ నేత భట్టి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యకు ఖరారైనట్లే. మరో ఎనిమిది స్థానాల్లో అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. ఇందులో రెండు చోట్ల నుంచి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పోటీ చేయడం ఖాయమైంది. అయితే, ఉమ్మడి జిల్లాలో ఖమ్మం, పాలేరు, కొత్తగూడెం మాత్రమే జనరల్ స్థానాలు కాగా వీరిద్దరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారన్నది హాట్‌టాపిక్‌గా మారింది. ఇక మిగిలిన రిజర్వ్‌డ్ స్థానాల్లో కూడా అభ్యర్థుల ఎంపికకు స్క్రీనింగ్ కమిటీ వడపోత తీవ్రతరం చేసినట్లు తెలుస్తోంది. వారంలోగా అభ్యర్థుల ఎంపిక పూర్తిచేయడమే కాక టికెట్ దక్కని వారిని బుజ్జగించే కార్యక్రమాన్ని మొదలుపెట్టేందుకు అధిష్టానం ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

కమ్యూనిస్టుల పొత్తుతో..

గతంలో కమ్యూనిస్టులతో పొత్తుపై కాంగ్రెస్ తెలం గాణ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రేతో చర్చలు జరిపినా ఓ కొలిక్కి రాలేదు. తాజాగా ఢిల్లీ స్థాయిలో జరిగిన చర్చల్లో సూత్రప్రాయంగా పొత్తుకు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఖమ్మంలో కమ్యూనిస్టులకు కొంత బలం ఉండ డం.. సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు ఉమ్మడి జిల్లావాసులే కావడంతో కమ్యూనిస్టులకు ఏయే సీట్లు కేటాయిస్తారోనని కాంగ్రెస్ నేతలు హడలిపో తున్నారు. సీపీఐ కార్యదర్శి కూనంనేని కొత్తగూడెం నుంచి పోటీకి ఆసక్తి చూపుతున్నారు. సీపీఎం నేత లు పాలేరు సహా ఒకటి, రెండు సీట్లు ఆశిస్తున్నారు. ఇలా జనరల్ స్థానాలు రెండింటినీ కమ్యూనిస్టులకు కేటాయించేందుకు కాంగ్రెస్ అధిష్టానం ఒప్పుకోక పోవచ్చనే వాదన వినిపిస్తోంది. మరోపక్క సీపీ ఎం, సీపీఐతో పొత్తు కుదురుతుందా, లేదా అనే సందిగ్ధత కూడా నెలకొంది. అలాగే, జనరల్ స్థాన మైన కొత్తగూడెం నుంచి ఆశావహులు ఎక్కువగా ఉండడం.. బీసీ, మాదిగ సామాజిక వర్గం నేతలు కూడా తమకు టికెట్ కేటాయించాలనే డిమాండ్ తెరపైకి తీసుకొచ్చిన నేపథ్యాన పొత్తు కుదురుతుం దా, లేదా.. టికెట్ల కేటాయింపు ఎప్పుడు చేస్తా రోనన్న ప్రశ్నలు ఆశావహులను వేధిస్తున్నాయి.

ఆ ఇద్దరి దృష్టి పాలేరు పైనే !



మాజీ మంత్రి తుమ్మల, మాజీ ఎంపీ పొంగులేటి పాలేరుపైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. రెండు రోజులుగా మాజీ మం త్రి తుమ్మల గడపగడపకూ కాంగ్రెస్ పేరుతో నియోజకవర్గంలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వ హిస్తున్నారు. అలాగే, పొంగులేటి సైతం కాం గ్రెస్ కార్యకర్తలతో భేటీ అవుతున్నారు. వీరిద్దరూ స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రె డ్డిపై విమర్శలు ఎక్కుపెడుతుండగా.. పాలేరు నుంచే పోటీకి మక్కువ చూపుతున్నట్లు అర్థమ వుతోంది. కాగా, పొంగులేటి పాలేరు, ఖమ్మం, కొత్తగూడెంలో పోటీకి దరఖాస్తు చేసుకున్న నేపథ్యాన పాలేరు, ఖమ్మం, కొత్తగూడెం నుంచి ఎవరు బరిలోకి దిగుతున్నారన్నది అధిష్టానం ప్రకటనతో తేలిపోనుంది.

కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం

సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క



మాట్లాడుతున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

ఎర్రుపాలెం: వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయ మని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని భీమవరంలో బూత్ కమిటీల సభ్యులతో గురువారం సమావేశమైన ఆయన మాట్లాడారు. అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటా ప్రచారం చేయా లని, ప్రతీ ఓటరు దృష్టికి చేరేలా కష్టపడి పని చేయాలని సూచించారు. అలాగే, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈసమావేశంలో టీపీసీసీ సభ్యుడు శీలం ప్రతాప్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు రాయల నాగేశ్వరరావు, వేమిరెడ్డి సుధా కర్‌రెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు కృష్ణా రావు, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పీజీ కోర్సుల్లో ప్రవేశాలు

ఖమ్మంసహకారనగర్: ఖమ్మంలోని కేయూ పీజీ కళాశాలలో ఎంఏ ఇంగ్లిష్, ఎకనామిక్స్, ఎంకాం, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్‌లో రెండో విడత ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ తెలిపారు. ఇటీవల నిర్వ హించిన కామన్ పీజీ ఎంట్రెన్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు వెబ్ ఆప్షన్స్‌లో తమ కళాశాలను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం కళాశాలలో కానీ 98492 50633 నం బర్‌లో కానీ సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్‌గా మాధవరావు

ఖమ్మం వైద్యవిభాగం: ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్‌గా డాక్టర్ మాధవరావు నియమితులయ్యారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓగా ఆయన 2013లో ఉద్యోగ విరమణ పొందారు. ఆత ర్వాత ఖమ్మం జిల్లా ఎపిడమాలజిస్ట్‌గా పదేళ్ల పాటు విధులు నిర్వర్తించారు. ఈమేరకు ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్‌గా నియమించగా గురువారం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆతర్వాత కలెక్టర్ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలవడమేకాక ఉద్యోగులతో సమావేశమై ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులను పరిశీలించి సేవలపై ఆరా తీశారు.



డాక్టర్ మాధవరావు

పూర్వ విద్యార్థిగా గర్వపడుతున్నా..



మంత్రి పువ్వాడ అజయ్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ జాకీరుల్లా తదితరులు

- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- ఎస్‌ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్‌లో 'న్యాక్' అభినందన సభ

ఖమ్మం సహకారనగర్: ఖమ్మంలోని చారిత్రక ఎస్‌ఆర్ అండ్ బీజీఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థినని చెప్పుకోవడానికి గర్వపడుతున్నా నని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కు మార్ అన్నారు. కళాశాల ఇటీవల న్యాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్ సాధించి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమంగా నిల వడం గొప్ప విషయమని తెలిపారు. కళాశాలలో గురువారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అవ గాహన సదస్సు, న్యాక్ ఏ ప్లస్ ప్లస్ సాధన అభినం దన సభ నిర్వహించగా మంత్రి పువ్వాడ ముఖ్య అతిథిగా మాట్లాడారు.విద్యార్థులు అత్యున్నత కళా శాలలో చదువుతున్నామని సగర్వంగా చెప్పుకోవా లని.. భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరి జ్ఞాన తెలం గాణ సాధనలో కీలక పాత్ర పోషించాలని సూచిం చారు. అంకితభావం కలిగిన ప్రిన్సిపాల్, అధ్యాపకు లు ఉండడం, విద్యార్థుల భాగస్వామ్యంతో కళాశాల అన్నిరంగాల్లో ముందు నిలుస్తోందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ జాకీరుల్లా మాట్లాడుతూ మంత్రి అజయ్‌కుమార్‌తో పాటు సుడా, విద్యాశాఖ అధికారులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు సహకారంతో ఉత్తమ గ్రేడ్ సాధించగలి గామని చెప్పారు. తొలుత కళాశాలలో సుడా నిధుల తో నిర్మించిన సీసీ రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరించ గా, కళాశాల స్థలదాత గెంటేల నారాయణ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ నగర అధ్య క్షులు పగడాల నాగరాజు, కళాశాల ఐక్యూఏసీ కోఆరి నేటర్ డాక్టర్ రమాసత్యవతి, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ బీ.వీ.రెడ్డి, జీవన్, కేయూ ఈసీ సభ్యుడు డాక్టర్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

పుష్టిగా.. పౌష్టికాహారం !

- నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం
- మొదట నియోజకవర్గానికి ఒక పాఠశాలలో..
- దసరా తర్వాత అన్ని బడుల్లో అమలు



తరగతి గదిలో విద్యార్థినులు

ఖమ్మం సహకారనగర్: రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మెరుగైన బోధన అం దేలా చూస్తూనే వారికి పౌష్టికాహారం అం దేలా దృష్టి సారిస్తోంది. ఇప్పటికే మధ్యాహ్న భోజనం అమలవుతుం డగా, రాగిజావ కూడా అం దిస్తున్నారు. ఈక్రమంలోనే దసరా కానుకగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించాలని నిర్ణ యించారు. ఈమేరకు ముఖ్యమంత్రి బ్రేక్ ఫాస్ట్ పథకం శుక్రవారం ప్రారంభం కానుంది. అయితే, ఈ నెల 13వ తేదీ నుంచి దసరా సెలవులు ఉన్న నేపథ్యాన తొలుత నియోజకవర్గానికి ఒక్కో పాఠశాలలోనే ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారం భిస్తారు. దసరా సెలవులు ముగిశాక అన్ని పాఠశా లల విద్యార్థులకు అల్పాహారం అందించనున్నారు.

ముందస్తుగా ఏర్పాట్లు

ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించేం దుకు ఇప్పటికే అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. ఈక్రమంలో ఇటీవల జిల్లా కేంద్రంలోని రోటరీనగర్ ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసా ద్‌లో కలిసి డీఈఓ సోమశేఖరశర్మ సందర్శించారు. పాఠశాలలో టిఫిన్ సిద్ధం చేయడానికి ఉన్న సౌకర్యా లు, విద్యార్థుల వివరాలను తెలుసుకున్నారు.

ప్రారంభం ఇక్కడే...

జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు గాను ఐదు పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని శుక్రవారం ప్రారం భిస్తారు. ఖమ్మం నియోజకవర్గానికి సం బంధించి జిల్లా కేంద్రంలోని రోటరీనగర్ ఉన్నత పాఠశాల, పాలేరు నియోజకవర్గంలో జలగంనగర్ ఉన్నత పాఠశాల, మధిర నియోజకవర్గంలోని మధిర మండలం కంభంపాడు పాఠశాల, వైరాలో వైరా ప్రాథమిక పాఠశాల, సత్తుపల్లి ప్రాథమిక పాఠ శాలల్లో ఈ పథకం ప్రారంభం కానుంది. కాగా, అల్పాహారంతయారీ బాధ్యతను అక్షయపాత్రకు చెందిన హరేరామ హరే కృష్ణ సంస్థకు అప్పగిం చారు. ప్రతిరోజు పాఠశాలలో ఉదయం 8–30గం టల నుంచి 9గంటల్లోపు విద్యార్థులకు అల్పాహారం అందిస్తారు. ఇక ఇంటర్వెల్ సమయంలో రాగిజావ ఇవ్వడమే కాక మధ్యాహ్నం యథావిధిగా భోజనం అందించనున్నారు. ఈమేరకే ఎంపిక చేసిన పాఠశా లల్లో అల్పాహార పథకాన్ని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో పాటు ప్రజాప్రతినిధులు ప్రారం భిస్తారు.

అల్పాహారం మెనూ ఇదే..

సోమవారం	ఇడ్లీ, సాంబార్ / గోధుమ రవ్వ ఉప్మా, చట్నీ
మంగళవారం	పూరీ, ఆలూ కుర్మా / టమాటా బాత్, సాంబార్
బుధవారం	ఉప్మా, సాంబార్ / బియ్యం రవ్వ కిచిడీ, చట్నీ
గురువారం	చిరుధాన్యాల ఇడ్లీ, సాంబారు / పొంగల్, సాంబారు
శుక్రవారం	ఉగ్గాని / అటుకులు, చిరుధాన్యాల ఇడ్లీ, చట్నీ / బియ్యం రవ్వ కిచిడీ, చట్నీ
శనివారం	పొంగల్, సాంబార్ / కూరగాయల పులావ్, పెరుగు చట్నీ / ఆలూ కుర్మా

జలగంనగర్ పాఠశాలలో ఏర్పాట్లపై కలెక్టర్ ఆరా

ఖమ్మంరూరల్: ముఖ్యమంత్రి అల్పాహార పథకం అమలుకు పాలేరు నియో జకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను కలెక్టర్ గౌతమ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 10వ తరగతి విద్యార్థులందరికీ ఈ పథకం ద్వారా పోషకాలతో కూడిన అల్పాహారం అందించనున్నామని తెలిపారు. అన్ని పాఠశాల పనిదినాల్లో విద్యార్థులకు టిఫిన్ అందుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, డీఈఓ ఈ.సోమశేఖరశర్మ, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ రవీంద ర్‌రెడ్డి, ఎంపీఓ రాజారావు తదితరులు పాల్గొన్నారు.



టిఫిన్ తయారీ సామగ్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

గోదావరి నీళ్లు తీసుకొచ్చాకే విరమణ

- పథకాలు ప్రారంభించేది స్వార్థప్రయోజనాల కోసమే
- మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



సుర్దేపల్లిలో కాంగ్రెస్ పథకాలను వివరిస్తున్న తుమ్మల

నేలకొండపల్లి: గోదావరి నీళ్లను పాలేరు నియోజకవ ర్గానికి తీసుకొచ్చాకే రాజకీయాల నుంచి విరమించు కుంటానని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి, మోటాపురం గ్రామాల్లో గురువారం గడపగడపకూ కాంగ్రెస్ పేరిట ఇంటింటికీ వెళ్లిన ఆయన కాంగ్రెస్ పథకాలతో కూడిన కరపత్రాలు అందజేశారు. అలాగే, ఆయా గ్రామాల్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాల్లో తుమ్మల మాట్లాడుతూ ఏ పార్టీలో ఉన్నా ప్రజల అభ్యున్నతే తన లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం పలువురు ప్రజలు బాధలు తెలియని రాజకీయాల్లో కొనసాగుతున్నారని చెప్పారు. ఈ సమయాన పథకాలు ప్రారంభించేది వాళ్ల స్వార్థ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. కాగా, తాను గోదావరి జలాలను పాలేరుకు తీసుకొచ్చేం దుకే రాజకీయాల్లో ఉన్నానని స్పష్టం చేశారు. ప్రజలు బాధలు తీర్చే కాంగ్రెస్‌ను గెలిపించడమేకాక మిగిలిన అభివృద్ధి పనులు పూర్తిచేసేలా తనకు అవ కాశం ఇవ్వాలని తుమ్మల కోరారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు, నాయ కులు సాధు రమేష్‌రెడ్డి, గరిడేపల్లి రామారావు, కడి యాల శ్రీనివాసరావు, గుడిమళ్ల మధు, నెల్లూరి భద్రయ్య, రమేష్, వెనికె జానకీరామయ్య, గూడవల్లి రాంబ్రహ్మం, బచ్చలకూరి నాగరాజు, కొమ్మూరి నరే ష్, జెర్రిపోతుల అంజిని, సీతారాములు, లక్కం ఏడుకొండలు, యడవల్లి హుస్సేన్‌గౌడ్, మైశా శంక ర్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు సాగర్ జలాలు

పంటలను కాపాడేందుకు విడుదల

ఖమ్మం అర్బన్: జిల్లాలో వర్షాభావ పరిస్థితులకు తోడు, ఈ ఏడాది కృష్ణా పరీవాహకంలోనూ వర్షా లు లేక సాగర్ ప్రాజెక్టులోకి నీరు చేరలేదు. దీంతో సాగర్ ఆయకట్టులో పంటల సాగుకు నీటిని విడు దల చేయలేదు. ఫలితంగా రైతులు ఇబ్బంది పడు తున్న విషయమై ఇటీవల సీఎం కేసీఆర్ దృష్టికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సమస్యను తీసుకె ళ్లారు. ఈక్రమంలో సీఎం కేసీఆర్ గురువారం ఇరిగే షన్ శాఖ ఉన్నతాధికారుల సమీక్షించిన సందర్భం గా సాగర్ ఎడమ కాల్వ కింద వరి సాగుకు నీటి విడుదల అంశంపై చర్చకు వచ్చింది. దీంతో తెలం గాణకు కేటాయించిన వాటా కింద కృష్ణా జలాలు ఉన్నందున ఎడమ కాల్వ కింద సాగు అవసరాలకు విడుదల చేయాలని సూచించారు. అయితే, ఎప్పుడు నీరు విడుదల చేస్తారనే అంశంపై శుక్ర వారం స్పష్టత రానుంది. కాగా, మరో 20 రోజుల తర్వాత కూడా ఇంకో తడి కోసం నీరు విడుదల చేయనున్నారు. ఈమేరకు సాగర్ నీరు విడుదల చేయాలని నిర్ణయించిన సీఎం కేసీఆర్‌కు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

క్లుప్తంగా

అందరి సహకారంతో భద్రాద్రి బ్యాంక్ అభివృద్ధి


చైర్మన్ కృష్ణమూర్తిని సత్కరిస్తున్న బ్యాంకు అధికారులు

ఖమ్మంగాంధీచౌక్: ఖాతాదారులు, శ్రేయోభిలాషుల సహకారంతో భద్రాద్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ అభివృద్ధి పథంలో సాగుతోందని చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి తెలిపారు. బ్యాంక్ ఖమ్మం గాంధీచౌక్ బ్రాంచ్ 26వ వార్షికోత్సవాన్ని గురువారం హెడ్డాఫీస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బ్యాంకు అభివృద్ధిలో భాగస్వాములైన వారందరికీ కృతజ్ఞతలు తెలపగా, ఆయనను అధికారులు సన్మానించారు. సీఈఓ వీరవెంకట సత్యనారాయణ, ఏజీఎం సత్యనారాయణమూర్తి, మేనేజర్లు శ్యాం, రామారావు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి న్యాయవాదుల క్రికెట్ పోటీలు

ఖమ్మంలీగల్: ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రెండో రాష్ట్రస్థాయి న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు తెలిపారు. ఖమ్మం బార్ రూమ్‌లో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రోజుల పాటు జరిగే టోర్నీకి వివిధ జిల్లాల నుంచి 20 జట్లు పాల్గొంటాయని పేర్కొన్నారు. టోర్నీ నిర్వాహకుడు, న్యాయవాది తాళ్లూరి దిలీప్‌చౌదరి మాట్లాడగా బార్ అసోసియేషన్ బాధ్యులు, న్యాయవాదులు లక్ష్మీనారాయణ, రావుల వెంకట్, రాఘవ, ఎం.జే.ప్రవీణ్, పసుపులేటి శ్రీనివాస్, వలరాజు, వై.వీ.శ్రీనివాస్, సింగం జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లికి రూ.69వేల విలువైన బంగారు గొలుసు


జానీమియా దంపతులను సన్మానిస్తున్న అర్చకుడు

పాల్వంచరూరల్: మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం మధ్య కొలువైన శ్రీకనకదుర్గ (పెద్దమ్మతల్లి) అలంకరణ కోసం ఖమ్మం శ్రీనగర్‌కాలనీకి చెందిన ఎం.డీ.జానీమియా దంపతులు బంగారు గొలుసు అందజేశారు. రూ.69 వేల విలువైన గొలుసును గురువారం వారు అందజేయగా ఈఓ రజినీకుమారి ఆధ్వర్యాన దంపతులకు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు.

ఐఆర్ 15 శాతానికి పెంచాల్సిందే..


కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న పెన్షనర్లు

ఖమ్మంమయూరిసెంటర్: ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఐదు శాతం ఐఆర్‌ను 15 శాతానికి పెంచడమే కాక బకాయి ఉన్న డీఆర్‌ను ప్రకటించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ బాధ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్యాణం నాగేశ్వరరావు, మల్లికార్జునరావు, శ్రీరాములు మాట్లాడుతూ పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడమే కాక పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాధవరావు, వీరబాబు, చిట్టెమ్మ, పద్మ, జరీనా, శేషభూషణం, రవికుమార్, మధుసూదన్‌రావు, కుటుంబరావు, ఉమేష్, శ్రీధర్, గణపతి పాల్గొన్నారు.

రేపు మహిళల కోసం జాబ్‌మేళా

ఖమ్మం స్పోర్ట్స్: జిల్లాలోని నిరుద్యోగ మహిళలకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈనెల 7న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనశాఖ అధికారి తెలిపారు. రిలయన్స్ నిప్పన్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో 50ఉద్యోగాలు భర్తీ చేయనుండగా, ఖమ్మం గాంధీచౌక్‌లోని కోటక్ మహీంద్ర కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని పేర్కొన్నారు. 30నుంచి 45 ఏళ్ల లోపు వయస్సు కలిగిన మహిళలు జిరాక్స్ సర్టిఫికెట్లతో ఉదయం 10గంటలకు మొదలయ్యే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు.

ఖమ్మం మార్కెట్ ధరలు

(క్వింటాకు రూ.లలో)

	గరిష్ట	కనిష్ట
మొక్కజొన్న	1,400	1,400
పెసలు	8,300	4,200
మిర్చి	19,000	13,500
ఏసీ మిర్చి	23,700	18,500
మిర్చి తాలు	8,000	6,000
పత్తి	7,000	4,600

– ఖమ్మం వ్యవసాయం

బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం, భరోసా

- ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం



కల్లూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట వీరయ్య, పక్కన డీసీసీబీ చైర్మన్ నాగభూషణం తదితరులు, (ఇన్‌సెట్) కల్లూరు రూరల్ : కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు: ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తూ సంక్షేమ పథకాలను అమలుచేయడంలో కేసీఆర్ నేతృత్వాన బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముందు నిలుస్తోందని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వెల్లడించారు. కల్లూరు పట్టణంలో గురువారం ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కల్లూరు సొసైటీ నూతన భవనాన్ని ప్రారంభించాక సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ ఇస్తున్న మోసపూరిత హామీలను పట్టించుకోవద్దన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ ఏం చేసిందో ప్రజలు నిలదీయాలని సూచించారు. కాగా, తాము అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజల కోసం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలుచేశామని తెలిపారు. ఇక సత్తుపల్లి నియోజకవర్గంలోనూ రూ.వెయ్యి కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ తాను పదవి చేపట్టినప్పుడు నష్టాల్లో ఉన్న బ్యాంకు ఇప్పుడు లాభాల బాట పట్టిందన్నారు. జిల్లాలోని 90 సొసైటీలకు నూతన భవనాలు, గోదాముల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు, గ్రామపంచాయతీలకు స్పోర్ట్స్ కిట్లు, జీఓ 58, 59 ద్వారా పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమాల్లో ఆర్‌డీఓ అశోకచక్రవర్తి, ఏసీపీ రామానుజం, డీసీసీబీ సీఈఓ అట్లూరి వీరబాబు, ఎంపీడీఓ రవికుమార్, తహసీల్దార్ బాబ్జీప్రసాద్, కల్లూరు సర్పంచ్ లక్కినేని నీరజ, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్‌తోపాటు పాలెపు రామారావు, డాక్టర్ లక్కినేని రఘు, భూక్యా జ్యోతి, రాణి, బీరవల్లి శ్రీను, ఎండీ.ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

కల్లూరు రూరల్: మండలంలోని మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రభుత్వం సమకూర్చిన చీరలను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం పంపిణీ చేశారు. అలాగే, మండలంలోని చంద్రుపట్లలో రూ.20లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ పనులకు శంకుస్థాప చేయడంతో పాటు చెన్నూరు సొసైటీ ఆధ్వర్యాన రూ.32 లక్షలతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల గోదామును ప్రారంభించారు. ఈకార్యక్రమాల్లో కమ్మీ, సింగిసాల ప్రసాద్, వెంకటేశ్వరరావు, గొల్లమందల ప్రసాద్, జక్కంపుడి కిషోర్, వల్లభనేని రవి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకూ అన్యాయమే..

- కాంగ్రెస్ నాయకులు సుధాకర్, విజయ్‌బాబు
- పినపాకలో ప్రారంభమైన పాదయాత్ర


యాత్రలో కొండూరి సుధాకర్, విజయ్‌బాబు, దయాకర్‌రెడ్డి, తదితరులు

తల్లాడ: తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వం పాలనలో అన్ని వర్గాలకు అన్యాయమే జరిగిందని కాంగ్రెస్ నాయకులు కొండూరి సుధాకర్, మువ్వా విజయ్‌బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన చేపట్టిన విజయ సంకల్ప పాదయాత్రను తల్లాడ మండలం పినపాకలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ పాదయాత్ర పినపాక, అంబేడ్కర్ నగర్, రెడ్డిగూడెం, నారాయణపురం మీదుగా తల్లాడ వరకు చేరుకుంది. ఈ సందర్భంగా సుధాకర్, విజయ్‌బాబు వారు మాట్లాడుతూ పాదయాత్రతో నియోజకవర్గంలోని ప్రతీ గడపను తట్టి బీఆర్‌ఎస్ అన్యాయాలను వివరిస్తామని తెలిపారు. కాగా, వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పదికి పది అసెంబ్లీ సీట్లను తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భట్టి విక్రమార్క సారథ్యంలో గెలవటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కీసర శ్రీనివాసరెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తోట గణేష్, మౌలాలీ, కొత్తూరు కోటేశ్వరరావు, కాటేపల్లి కిరణ్, యాసా వెంకటేశ్వరరావు, అట్లూరి సత్యనారాయణరెడ్డి, వంగా దామోదర్‌రావు, యంగల సురేష్, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, పోట్రు శ్రీనివాసరావు, తూము వెంకటనారాయణ, తోట సుజలారాణి, అయిలూరి బాబురెడ్డి, బ్రహ్మారెడ్డి, లచ్చిరెడ్డి, మాధవరెడ్డి, నవజీవన్, సుజన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'యూనియన్ నారీశక్తి'తో మహిళలకు రుణాలు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ హన్మంతరెడ్డి


శానిటరీ ప్యాడ్ డిస్పెన్సింగ్ మిషన్‌ను ప్రారంభిస్తున్న హన్మంతరెడ్డి

తిరుమలాయపాలెం: యూనియన్ నారీ శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రత్యేకంగా రుణాలు అందించటంతో పాటు వివిధ కార్యక్రమాల ద్వారా వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(యూబీఐ) రీజనల్ హెడ్ ఏ.హన్మంతరెడ్డి తెలిపారు. తిరుమలాయపాలెం మండలం బీరోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శానిటరీ ప్యాడ్ డిస్పెన్సింగ్ మిషన్, శానిటరీ పాడ్ ఇన్సినేటర్ మిషన్లను గురువారం ఆయన అందజేసి మాట్లాడారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా పాఠశాల విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే, ఐదో తరగతి విద్యార్థి సహస్రకు చదువు ఖర్చుల కోసం ఏటా రూ.2 వేల చొప్పున పదో తరగతి వరకు అందిస్తామని పేర్కొన్నారు. బ్యాంక్ ఏజీఎంలు ప్రకాష్‌బాబు, సుందరకృష్ణ, మేనేజర్ అనిల్‌కుమార్, సర్పంచ్ అలివేలమ్మ, ఎంపీటీసీ మాలతి, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అమరవీరులకు ఘన నివాళి


అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఉద్యోగులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఆర్టీసీలో 2019 అక్టోబర్ 5న కార్మికుల సమ్మె మొదలుకాగా.. ఈరోజును 'ఆర్టీసీ రక్షణ–కార్మికుల త్యాగదినం'గా పాటిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ఖమ్మం డిపో వద్ద ఆర్టీసీ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈమేరకు అమరుల చిత్రపటాల వద్ద నివాళులర్పించాక ఆర్టీసీ జేఏసీ రీజినల్ చైర్మన్ పాటి అప్పారావు, కన్వీనర్ పిట్టల సుధాకర్ మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. అయితే, 2017, 2021 నాటి వేతన సవరణలు అమలుచేయాలని, డీఏలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ ఖమ్మం డిపో కన్వీనర్ గుండు మాధవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గడ్డం లింగమూర్తి, బి.వెంకన్న, ఎ.వెంకటేశ్వర్లు, ఎండీ.అన్వర్, పర్వీన్, రోశయ్య, కె.వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, శంకర్, మధు, ఏఆర్.ప్రసాద్, వీరయ్య, చారి, గడల శ్రీనివాసరావు, గురవయ్య, కే.పీ.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీసీఎం ఢీకొని సైక్లిస్ట్‌కు తీవ్రగాయాలు

కల్లూరు: కల్లూరు ఎన్ఎస్‌పీ క్రాస్ రోడ్డు వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఏపీలోని కాకినాడకు చెందిన జయప్రకాశ్(48) కాకతీయ షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. ఆయన గురువారం ఉదయం సైకిల్‌పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన డీసీఎం ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన జయప్రకాశ్‌కు ఖమ్మంలో చికిత్స చేయించాక స్వస్థలమైన కాకినాడ తరలించారు. కాగా, ప్రమాదం జరగగానే డీసీఎం డ్రైవర్ ఘటనాస్థలం నుంచి పరారయ్యాడు.

తల్లి మందలించిందని బాలుడి ఆత్మహత్యాయత్నం

నేలకొండపల్లి: తల్లి మందలించిందని మనస్తాపానికి గురైన బాలుడు ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మండలంలోని సింగారెడ్డిపాలెంకు చెందిన పదిహేనేళ్ల బాలుడిని పనికి ఎందుకు వెళ్లడం లేదని తల్లి మందలించింది. దీంతో మనస్తాపం చెందిన ఆయన బుధవారం సాయంత్రం పక్కింట్లో ఎవరూ లేని సమయాన వెళ్లి ఉరి వేసుకున్నాడు. స్థానికులు గమనించి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఖమ్మం తరలించారు. కాగా, బాలుడి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

కారేపల్లి: మేతకు వెళ్లిన ఆవు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలను తాకడంతో షాక్‌కు గురై మృతి చెందింది. మండలంలోని అప్పాయిగూడెంలో రైతు ఎట్టి వెంకటేశ్వర్లుకు చెందిన ఆవులు గురువారం బీడులో మేసేందుకు వెళ్లాయి. అక్కడ వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ తక్కువ ఎత్తులో ఏర్పాటుచేయడంతో కిందకు వేలాడుతున్న తీగలను ఒక ఆవు తాకగా విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృత్యువాత పడింది. సుమారు రూ.50వేలు విలువైన ఆవు మృతి చెందడానికి ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యమే కారణమని, తమకు పరిహారం చెల్లించాలని రైతు కోరాడు.

సింగరేణి కార్మికుల ఆందోళన


కార్మికులతో మాట్లాడుతున్న పీఓ వెంకటాచారి

సత్తుపల్లిరూరల్: సింగరేణి ఓసీలో ప్రైవేట్ లోడర్లు, టిప్పర్లు వాడొద్దని, అత్యాధునిక యంత్రాలను ఓసీలోకి రానివ్వొద్దని కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో పనిచేసే కార్మికులు గురువారం ఆందోళనకు దిగారు. వీరికి ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మద్దతు తెలిపారు. ఆందోళన సమాచారం అందుకున్న ప్రాజెక్టు ఆఫీసర్ ఎస్.సూర్యనారాయణ అక్కడి చేరుకొని కార్మికుల డిమాండ్లను సింగరేణి యాజమాన్యానికి తెలియచేస్తామని, అప్పటి వరకు ప్రైవేట్ వాహనాలను ఓసీలోకి అనుమతించబోమని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారు.

'యశోద'లో అత్యాధునిక సౌకర్యాలు, మెరుగైన వైద్యం


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రకాష్

ఖమ్మంమామిళ్లగూడెం: ఛాతినొప్పి, హైపర్ టెన్షన్, ఆర్గాన్ మాల్ ఫెర్ఫ్యూజన్‌తో తమ ఆస్పత్రికి వచ్చిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నర్సాపురానికి చెందిన బాదావత్ వెంకట్రావుకు ఆపరేషన్ నిర్వహించి ప్రాణాపాయం నుంచి కాపాడినట్లు హైదరాబాద్ మలక్‌పేటలోని యశోద హాస్పటల్ సీనియర్ వాస్క్యులర్ కన్సల్టెంట్, ఎండో వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ ప్రకాష్ తెలిపారు. ఖమ్మంలో గురువారం ఆయన మాట్లాడారు. ఆస్పత్రికి తీసుకొచ్చిన 65 ఏళ్ల వెంకట్రావుకు పరీక్షలు చేశాక అవసరమైన శస్త్రచికిత్స నిర్వహించడంతో కోలుకున్నాడని, మూడు రోజుల తర్వాత డిశ్చార్జ్ చేశామని తెలిపారు. కాగా, ఖమ్మం పాత బస్టాండ్ సమీపాన ఉన్న యశోదా హాస్పిటల్ మెడికల్ సెంటర్‌లో కూడా అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉందని ప్రకాశ్ తెలిపారు. ఈసమావేశంలో యశోదహాస్పిటల్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, చిదుర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

104 ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి దీక్షలు


దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ఖమ్మం వైద్యవిభాగం: సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యాన 104 ఉద్యోగులు చేపట్టిన దీక్షలు గురువారం మూడోరోజుకు చేరాయి. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద దీక్ష శిబిరాన్ని యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాల ఏడుకొండలు, వేణుగోపాల్ ప్రారంభించారు. అనంతరం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగాల క్రమబద్ధీకరణ, వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని సూచించారు. కాగా, 104 వాహనాల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులను ప్రభుత్వ ఆస్పత్రుల్లో సర్దుబాటు చేసి 22 నెలలు గడుస్తున్నా ఉద్యోగ భద్రత కల్పించకపోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో 104 యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డేబోయిన రామారావుతో పాటు ,ఇనపనూరి నాగేశ్వరవు, మెడ రవి, శ్రీనివాసరావు, లక్ష్మణ్, సురేష్, కిషోర్, వెంకటనారాయణ, నర్సింహారావు, యాదగిరి, ధనుంజ, తదితరులు పాల్గొన్నారు.

ఓసీ నిర్వాసితులుగా గుర్తించాలి

- లేకపోతే అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరిస్తాం
- జేకే ఓసీ ప్రభావిత ప్రాంత 21 ఏరియా ప్రజల వెల్లడి


నినాదాలు చేస్తున్న జేకే ఓసీ ప్రభావిత ప్రాంత ప్రజలు

ఇల్లెందురూరల్: సింగరేణి చేపట్టబోయే జేకే ఓసీ నిర్వాసితులుగా తమను కూడా గుర్తించాలని ఓసీ ప్రభావిత ప్రాంత 21 ఏరియా ప్రజలు డిమాండ్ చేశారు. తమ ఆకాంక్షను విస్మరిస్తే అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరిస్తామని తెలిపారు. మండలంలోని 21 ఏరియాలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిలక్‌నగర్ సర్పంచ్ ధనసరి స్రవంతి, ప్రభావిత ప్రాంత ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ ఓసీ ఏర్పాటు ప్రయత్నాలు ప్రారంభించిన నాటి నుంచి 21ఏరియా నివాస ప్రాంతాల పరిస్థితిని పలు రూపాల్లో సింగరేణి ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ దృష్టికి తీసుకెళ్లామని, ఆందోళనలు నిర్వహించామని తెలిపారు. తమను ఎవరూ పట్టించుకోలేదని కంటతడి పెట్టుకున్నారు. పబ్లిక్ హియరింగ్‌ను మమ అనిపించిన అధికారులు తమకు అనుకూలంగా సర్వే ప్రక్రియ పూర్తి చేశారని ఆరోపించారు. ఓసీ పేరుతో అనేక ఏళ్లుగా అదనపు నిర్మాణాలు, ఇళ్లకు మరమ్మతులు చేయనీయకుండా సింగరేణి అధికారులు అడ్డుకున్నారని, దీంతో ఇరుకు గదుల్లోనే జీవించామని వాపోయారు. తమ సమస్యను అధికారులు, రాజకీయ పక్షాలు పట్టించుకోకపోవడంతో ఎన్నికల బహిష్కరణకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఓసీని అడ్డుకునేలా తమ భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో చందావత్ రమేష్‌బాబు, సారంగపాణి, ధనసరి రాజు, శివ, విజయ్, మహేష్, శ్రీను, సుధాకర్, రత్నాకర్, రాజు, రమేష్, వంశీ, రఘు, అశోక్, అనిల్, రవి, హుస్సేన్, వసంత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దాడి ఘటనలో కేసు నమోదు

దమ్మపేట: వ్యవసాయ క్షేత్రంలోకి అక్రమంగా ప్రవేశించడంతోపాటు మహిళలపై భౌతిక దాడికి పాల్పడిన సంఘటన మండల పరిధిలోని గున్నెపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మండలంలోని దురదపాడు గ్రామానికి చెందిన పాగి తిరుపతమ్మకు గున్నేపల్లి గ్రామంలో 5 ఎకరాల 20 కుంటల వ్యవసాయ భూమి వారసత్వంగా వచ్చింది. ఆ భూమిలో ఈ నెల 4న గంటా లచ్చారావు, గంటా హైమావతిలతో పాటు మరో ఎనిమిది మంది అక్రమంగా ప్రవేశించారు. ప్రశ్నించిన భూ యజమాని తిరుపతమ్మ, ఆమె సోదరి గంటా చుక్కమ్మలపై కర్రలతో దాడి చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

డీజిల్ దొంగలపై కేసు...

కరకగూడెం: డీజిల్ దొంగలపై పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. కరకగూడెం ఎస్సై రాజారాం కథనం ప్రకారం.. అనంతరం గ్రామంలోని ఓ కిరాణా దుకాణంలో ఈ నెల 4న అర్ధరాత్రి 2 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు డీజిల్ చోరీ చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు సీసీ కెమెరాల్లో రికార్డైన దృశ్యాల ఆధారంగా పోలీసులు నిందితులను గుర్తించి కేసు నమోదు చేశారు.

ఆటో బోల్తా : 11 మందికి తీవ్ర గాయాలు


తీవ్రంగా గాయపడిన చిన్నారికి చికిత్స అందిస్తున్న వైద్య సిబ్బంది

ఇల్లెందురూరల్: మండలంలోని రాఘబోయినగూడెం గ్రామపంచాయతీ నారాయణపురం స్టేజీ సమీపంలో గురువారం ఆటో అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో 11 మందికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో జోగ భవాని, వీరభద్రమ్మ, మూతి రాజు, ఏడు నెలల బాలుడు అక్షిత్‌లకు తీవ్రంగా గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 ద్వారా ఇల్లెందు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన భవాని, మూతి రాజు, వీరభద్రమ్మలను మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తీసుకెళ్లారు. సుభద్ర, కృష్ణవేణి, సుజాత, కావ్య, కౌశిక్, శ్రీదేవిలకు స్వల్పంగా గాయాలయ్యాయి. కాగా డ్రైవర్ మద్యం తాగి ఆటో నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రయాణికులు చెబుతున్నారు.

వినాయకుడి ఆలయంలో చోరీ

మధిర: పట్టణంలోని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలోని హుండా తాళం పగుల గొట్టి భక్తులు సమర్పించిన కానుకలు ఎత్తుకెళ్లారు. పూజలు చేసేందుకు గురువారం ఉదయం వచ్చిన అర్చకుడు హరిరవిశాస్త్రి ఈ విషయాన్ని గుర్తించి మధిర టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

టేకు చెట్లు నరికి తీసుకెళ్లిన వ్యక్తిపై కేసు

తల్లాడ: మండలంలోని గోపాలపేటలో టేకు చెట్లను నరికి తీసుకెళ్లి వాటితో మంచాలు చేయించుకున్న వ్యక్తిపై తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. మాజీ ఎమ్మెల్యే యూనస్ సుల్తాన్‌కు గోపాలపేటలో 27 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా, టేకు తదితర చెట్లు సాగు చేశారు. ఈ భూమికి ఏన్కూరు మండల గార్లొడ్డుకు చెందిన పఠాన్ మజీద్‌ఖాన్ కొన్ని రోజులు కాపలా ఉండి ఆతర్వాత మానేశాడు. ఆయన గతనెల 16న రాత్రి తోటలోకి ప్రవేశించి రూ.2 లక్షల విలువైన ఐదు టేకు చెట్లను నరికించి ఇంటికి తీసుకెళ్లి మంచాలు చేయించుకోగా మిగిలిన కలపను విక్రయించాడు. ఈవిషయమై తోట సూపర్‌వైజర్లు అంగడి ప్రకాశం, రాంబాబులు యూనస్ సుల్తాన్‌కు తెలియపర్చగా ఆయన ఈనెల 3న చేసిన ఫిర్యాదుతో మజీద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.సురేష్ తెలిపారు.

అసభ్యకరంగా ప్రవర్తించిన ఇద్దరిపై కేసు

రఘునాథపాలెం: మండలంలోని గణేశ్వరానికి చెందిన వివాహితతో అదే గ్రామానికి చెందిన కె.వెంకన్న, పెద్దబాబు ఇటీవల అసభ్యకరంగా ప్రవర్తించారు. దీంతో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై గురువారం కేసు నమోదు చేసినట్లు రఘునాథపాలెం పోలీసులు తెలిపారు.

13 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడు మీదుగా తరలిస్తున్న 13 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బుధవారం రాత్రి తిరుమలాయపాలెం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తిరుమలాయపాలెంకు చెందిన పోలెబోయిన శ్యామ్ ఆటోలో అక్రమంగా బియ్యాన్ని తరలిస్తూ పట్టుబడ్డాడు. బియ్యాన్ని సివిల్ సప్లయీస్ అధికారులకు అప్పగించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రిటైర్డ్ ప్రొఫెసర్ అరుణ్‌కుమార్ మృతి


అరుణ్‌కుమార్ (ఫైల్)

వైరారూరల్: ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్, వైరాలోని మండలంలోని పూసలపాడుకు చెందిన గాలి అరుణ్‌కుమార్(65) గురువారం హైదరాబాద్‌లో మృతి చెందారు. అమెరికాలో ఉంటున్న కుమార్తె వద్దకు భార్యతో కలిసి ఈనెల 7వ తేదీన వెళ్లేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. ఇంతలోనే ఆయనకు గుండెపోటురాగా మృతి చెందారు. గత ఐదేళ్లగా స్వగ్రామమైన పూసలపాడులో 18ఎకరాల్లో బాస్మతి వరి సాగు చేస్తున్న ఆయన ఈ ఏడాది కూడా సాగు చేశారు. కాగా, అరుణ్‌కుమార్‌కు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు

మణుగూరు రూరల్: మణుగూరులోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో ఉద్యోగులు ఇప్పిస్తామని కొందరు దళారులు డబ్బు వసూలు చేస్తున్నారని తెలిసిందని, నిరుద్యోగ యువత వారి నమ్మి మోసపోవద్దని ప్లాంట్ సీఈ బి.బిచ్చన్న సూచించారు. మణుగూరులో గురువారం ఆయన మాట్లాడుతూ బీటీపీఎస్‌లో పర్మినెంట్ ఉద్యోగాల భర్తీకి విద్యుత్ సౌధ నుంచి మాత్రమే నోటిఫికేషన్ వస్తుందని తెలిపారు. అలాకాకుండా ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరైనా చెబితే వారి మాటలు నమ్మి డబ్బు నష్టపోవద్దని పేర్కొన్నారు.

డీఎంఎల్‌టీ పరీక్షల్లో మాస్ కాపీయింగ్ ?

కొత్తగూడెంరూరల్ : కొత్తగూడెం మెడికల్ కళాశాలలో గురువారం డీఎంఎల్‌టీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 756 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలకు హాజరైన విద్యార్థులకు కళాశాలలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పారామెడికల్ బోర్డు ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేశారు. కాగా, పరీక్షకు హాజరైన అభ్యర్థుల నుంచి కళాశాల సిబ్బంది రూ. 6 వేల వరకు వసూలు చేశారని, జోరుగా మాస్ కాపీయింగ్ జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది నాలుగో తరగతి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఇన్విజిలేటర్లుగా నియమించడంతో రెగ్యులర్ ఉద్యోగులు 15 మంది ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. తాము ఉండగా, నాలుగో తరగతి ఉద్యోగులను ఎందుకు ఇన్విజిలేటర్లుగా నియమించారని ప్రశ్నించారు. దీంతో ప్రిన్సిపాల్ వారిపై అగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాగా ఈ ఘటన పలు అనుమానాలకు దారి తీస్తోందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌రావును వివరణ కోరగా ఎలాంటి మాస్ కాపీయింగ్ జరుగలేదని, పరీక్షలు పటిష్టంగా నిర్వహించామని తెలిపారు.

అక్రమంగా నిల్వ చేసిన టపాసులు స్వాధీనం

కొత్తగూడెంటౌన్: జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో అక్రమంగా నిల్వ చేసిన రూ.1,82,350 విలువైన టపాసులను కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ ఎం.కరుణాకర్ వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. కొత్తగూడెంలోని రామా టాకీస్ ఏరియాలో అక్రమంగా టపాసులను నిల్వ చేశారనే సమాచారంతో హెడ్ కానిస్టేబల్ గని, సురేష్, వీరన్న తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎం.రమణ, లలిత్‌కుమార్ నిల్వ ఉంచిన రూ.1,82,350 విలువైన టపాసులను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కరుణాకర్ తెలిపారు. కాగా, దీపావళి సమీపిస్తున్న వేళ జిల్లా కేంద్రానికి చెందిన పలువురు వ్యాపారులు భారీ స్థాయిలో టపాసులు తెప్పించి నిల్వ చేశారనే ప్రచారం జరుగుతోంది. దీంతో ఏదైనా ప్రమాదం జరిగే అవకాశమున్నందున పోలీసులు స్పందించి తనిఖీలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఈ గ్రామం.. పోలీసువరం!



మల్లవరం గ్రామకూడలి

- మల్లవరం నుంచి కానిస్టేబుళ్లుగా 13మంది..
- కన్నవారి కలలు నిజం చేసిన యువత
- పట్టుబట్టి కొలువు కొట్టడంపై హర్షాతిరేకాలు

తల్లాడ: పిల్లలు పాఠశాలకు వెళ్తున్నప్పుడు తల్లిదండ్రులు వారిపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. శ్రద్ధగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షిస్తారు. ఈ విషయాన్ని గ్రహించిన పిల్లలు అంతే ఆసక్తితో చదువుకుని కొలువుల్లో స్థిరపడారు. తల్లాడ మండలం మల్లవరానికి చెందిన యువత ఇదే కోవలోకి వస్తారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగి చదువుకుని వీరు మట్టిలో మాణిక్యాలుగా నిలిచారు. ప్రభుత్వం కానిస్టేబుళ్ల ఎంపిక ఫలితాలను వెల్లడించగా ఈ గ్రామం నుంచి ఏకంగా 13 మంది ఎంపిక కావడం విశేషం. వీరందరూ పేద, మధ్యతరగతి వ్యవసాయ కుటుంబాలకు చెందిన వారే కావడం మరో విశేషం.

17ఏళ్ల క్రితం నలుగురు...

మల్లవరం గ్రామానికి చెందిన నలుగురు 17ఏళ్ల క్రితం కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. వీరిని స్ఫూర్తిగా తీసుకున్న యువకులు పలువురు కానిస్టేబుళ్ల ఉద్యోగ సాధనలో నిమగ్నమయ్యారు. క్రీడలపై శ్రద్ధ కనబరుస్తూ పట్టుదలతో కోచింగ్ తీసుకున్న పలువురు ఎంపికవుతుండడంతో ఉద్యోగాల సాధనలో ఈ గ్రామం జిల్లాలోనే ముందంజలో నిలుస్తోంది. ఈనేపథ్యాన 2017 ఫిబ్రవరిలో వెల్లడైన ఫలితాల్లో ఒకేసారి 17మంది కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. అలాగే, 2019 సెప్టెంబర్‌లో మళ్లీ 17 మంది ఎంపికై రికార్డు సృష్టించారు. తిరిగి తాజాగా వెలువడిన ఫలితాల్లో 13 మంది వివిధ విభాగాల్లో కానిస్టేబుళ్లుగా ఎంపిక కావడంతో గ్రామం పేరు మార్మోగుతోంది. ఎక్సైజ్, సివిల్, ఏఆర్, టీఎస్ఎస్పీ, టీఎస్ఎస్ఎఫ్ విభాగాల్లో కటికి ఉపేందర్, జవ్వాది హరీశ్, కుంచం సైదులు, చాపల శ్రీకాంత్, తుటారి తిరుపతరావు, కటికి ప్రవళిక, చాపల రవీందర్, దుగ్గిదేవర వంశీ, చాపల పవన్, ఎర్రి లక్ష్మణ్‌రావు, మేడి శ్రీహరి, మేడి వరుణ్, కోలేటి రాంమోహన్ తాజాగా ఎంపికయ్యారు.

గ్రామంలో 50 మంది పోలీసులే..

మల్లవరంలో తాజాగా ఎంపికైన వారితో 50 మందికి పైగా పోలీస్ కానిస్టేబుళ్లు ఉన్నారు. గతంలో పోలీస్ ఉద్యోగం సాధించిన వారిని ఆదర్శంగా తీసుకుని, వారి సలహాలు తీసుకుంటూ పలువురు లక్ష్యాన్ని చేరుకుంటున్నారు. గ్రామ యువత తీరిక సమయాల్లో వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, కబడ్డీ సాధన చేస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటుకుంటున్నారు. యువతకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఉండడంతో మల్లవరం పేరు కాస్త పోలీసువరంగా మారుతోంది!

తొలి ప్రయత్నంలోనే సాధించా..



మాది వ్యవసాయ కుటుంబం. తల్లిదండ్రుల కష్టాన్ని చూస్తూ పట్టుదలతో చదివాను. తొలి ప్రయత్నంలోనే కానిస్టేబుల్ ఉద్యోగం సాధించడం ఆనందంగా ఉంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో సాధించిన ఉద్యోగంలో అంకితభావంతో పనిచేసి గ్రామానికి పేరు తీసుకొస్తా.

– కటికి ప్రవళిక, మల్లవరం

తల్లిదండ్రుల కలలు సాకారం చేశా..



పేద కుటుంబంలో పుట్టిన నన్ను ఉద్యోగిగా చూడాలని తల్లిదండ్రులు అనుకున్నారు. వారి ఆశలకనుగుణంగా కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాను. గ్రామంలో పలువురు కానిస్టేబుళ్లుగా ఎంపికవుతుండటంతో వారిని స్ఫూర్తిగా తీసుకుని పట్టుదలతో చదవడంతో ఉద్యోగం సాధించగలిగా.

– మేడి శ్రీహరి, మల్లవరం

ముష్టికుంట్ల నుంచి నలుగురు...

బోనకల్: కానిస్టేబుల్ ఫలితాల్లో మండలంలోని ముష్టికుంట్లకు చెందిన నలుగురు ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన షేక్ అజారుద్దీన్, బందం దుర్గాప్రసాద్, వడిదల గోపి, వర్దన్ కానిస్టేబుళ్లుగా ఎంపిక కావడం విశేషం. అలాగే, రావినూతలకు చెందిన తాళ్లూరి ఎర్రబ్బాయి హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తూనే కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. నిరుపేద కుటుంబాలకు చెందిన అభ్యర్థులు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించడంపై స్థానికులు అభినందించారు.



షేక్ అజారుద్దీన్ బందం దుర్గాప్రసాద్ తాళ్లూరి ఎర్రబ్బాయి

బదిలీలతో పాటు పదోన్నతులూ కల్పించాలి



టీపీటీఎఫ్ ఆధ్వర్యాన అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

ఖమ్మం సహకారనగర్: ఉపాధ్యాయుల బదిలీలతో పాటు పదోన్నతులు కూడా ఇవ్వాలని టీపీటీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.వెంకటేశ్వరరావు, ఎస్.విజయ్ డిమాండ్ చేశారు. ఈమేరకు టీపీటీఎఫ్ ఆధ్వర్యాన జిల్లా కేంద్రంలో గురువారం ప్రదర్శన నిర్వహించాక నిరసన తెలిపారు. ఈఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యంతర భృతి కనీసం 15శాతానికి పెంచాలని, జోన్–2 హెచ్ఎం, జోన్–1, 2ల్లో పండిట్, పీఈటీలకు పదోన్నతులతో పాటు బదిలీలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని, బదిలీ అయిన ఎస్ఏలు, పీడీల జాబితా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని రిక్కాబజార్ పాఠశాల నుంచి ధర్నాచౌక్ వరకు ప్రదర్శన సాగగా నాయకులు పీవీఆర్‌కే.ప్రసాదరావు, ఆర్.రవికుమార్, వెంకటేశ్వరరావు, మల్లయ్య, నాగేశ్వరరావు, ఉమాదేవి, వెంగళరావు, భావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యాన...

పదోన్నతులతో పాటు బదిలీలు తక్షణమే చేపట్టాలని పీఆర్‌టీయూ ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోతుకూరి మధు, రామిశెట్టి రంగారావు డిమాండ్ చేశారు. ఈమేరకు నగరంలో ప్రదర్శన నిర్వహించాక ధర్నాచౌక్‌లో వారు మాట్లాడుతూ కొందరు అధికారులు ఏకపక్ష వైఖరితో పదోన్నతులు లేకుండా బదిలీల షెడ్యూల్ జారీ చేశారని ఆరోపించారు. అలాగే, మధ్యంతర భృతి ఐదు శాతమే ప్రకటించడం సరికాదని, దీన్ని 15శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. సంఘం బాధ్యులు యలమద్ది వెంకటేశ్వర్లు, ఆర్.బ్రహ్మారెడ్డి, విజయ, అమృతకుమార్, కట్టా శేఖర్, హరిత, హుస్సేన్, ఝాన్సీ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



ధర్నాచౌక్‌లో ధర్నా చేస్తున్న పీఆర్‌టీయూ బాధ్యులు

గార్లలో అసమ్మతి వర్గం సమావేశం



గార్లలో సమావేశమైన అసమ్మతి వర్గం నేతలు

గార్ల/ఇల్లెందు: ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియకు వ్యతిరేకంగా రాజుకున్న అసమ్మతి వర్గం నేతల సమావేశంలో గురువారం రాత్రి గార్లలో జరిగింది. ముఖ్య నేతలంతా సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఎమ్మెల్యే హరిప్రియ దంపతులు అనుసరిస్తున్న వ్యవహారశైలికి సక్రమంగా లేదని, పార్టీని పూర్తిగా విచ్ఛిన్నం చేసి వ్యక్తి, వ్యవస్థకు పునాది వేశారని, అందుకే వారిపై ప్రజలకు నమ్మకం పోయిందని సమావేశంలో పాల్గొన్న నేతలు అభిప్రాయపడ్డారు. ఆత్మ గౌరవం కోసమే తాము పోరాడుతున్నామని, ఈ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకుని వెళ్లి మార్పు జరిగే వరకు ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. పలువురు బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న సమావేశంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తామని, ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చితే గెలుపు కోసం పాటుపడుతామని తీర్మానించారు. ఇటీవల ఇల్లెందు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వద్దిరాజు రవిచంద్ర పలు దఫాలు ఇల్లెందులో కొంతమంది నేతలతో సమావేశమై అసమ్మతిని చల్లార్చే ప్రయత్నం చేశారు. అయితే తమ వర్గం నేతలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వారు రవిచంద్రకు వివరించారు. ఈ నేపథ్యంలో గార్లలో సమావేశమై చర్చించడం గమనార్హం. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఎంపీపీ నాగరత్నమ్మ, మూల మధుకర్‌రెడ్డి, దుర్గాప్రసాద్, రామ్మూర్తి, యుగంధర్, భావ్‌సింగ్, దేవీలాల్‌నాయక్, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

మావోయిస్టుల అదుపులో జవాన్

- వారం రోజుల క్రితం కిడ్నాప్
- తాజాగా లేఖ విడుదల చేసిన మావోలు



జవాన్ శంకర్ కుడియం

చర్ల: మావోయిస్టులు గత నెల 29న తీసుకెళ్లిన బస్తర్ బెటాలియన్ జవాన్ శంకర్ కుడియం వారం రోజులుగా వారి అదుపులోనే ఉన్నాడు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా కేంద్రం నుంచి స్వగ్రామానికి వెళ్తున్న సందర్భంగా ఎర్మనార్ సమీపాన ఆయనను కిడ్నాప్ చేసిన మావోయిస్టులు వారం రోజులుగా వారి వద్దే ఉంచుకోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఆయనకు హానీ తలపెట్టకుండా మానవతా దృక్పథంతో విడుదల చేయాలని జవాన్ కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

మా అదుపులోనే ఉన్నాడు...

చర్ల: బీజాపూర్ జిల్లా బస్తర్ బెటాలియన్‌కు చెందిన జవాన్ శంకర్ కుడియం తమ పీఎల్‌జీఏ అదుపులోనే ఉన్నాడని మావోయిస్టు పార్టీ ప్రకటించింది. బీజాపూర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ లైన్‌లో ఉంటూ బస్తర్ బెటాలియన్‌లో జవాన్‌గా పనిచేస్తున్న శంకర్ గత నెల 29న జిల్లా కేంద్రం నుంచి స్వగ్రామానికి వెళ్తున్న సందర్భంగా మావోలు ఆయనను కిడ్నాప్ చేశారు. వారంరోజులుగా ఆయన జాడ తెలియకపోవడంతో ఇటు కుటుంబీకులు, అటు పోలీసు యంత్రాంగంలో ఆందోళన చెందుతున్న నేపథ్యాన మావోయిస్టు పార్టీ మాడ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి అనితా మాండవి ఒక లేఖ విడుదల చేశారు. గతనెల 29న శంకర్‌ను బీజాపూర్ జిల్లాలోని ఎర్మనార్ వద్ద పట్టుకున్నామని, ఆయనను తమ పార్టీ విచారిస్తోందని తెలిపారు. కాగా, తాము జవాన్‌ను అదుపులోకి తీసుకున్న విషయం పోలీసు అధికారులకు తెలిసినా బయటపెట్టకపోవడంతో పోలీసులు ఏమి కోరుకుంటున్నారో, దేనికోసం ఎదురుచూసున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. జవాన్ కిడ్నాప్‌పై పోలీసుల స్పందన ఎలా ఉంటుందనే అంశం ఆధారంగా తమ నిర్ణయం ఉంటుందని అనిత ఆ లేఖలో తెలిపారు. సెప్టెంబర్ 4న తాడిమెట్లలో ఇద్దరు అమాయక గిరిజనులను పట్టుకుని ఎన్‌కౌంటర్ పేరుతో హతమార్చారని, ఇలా బస్తర్‌లో పోలీసులు చేస్తున్న హత్యలపై ప్రతీ ఒక్కరూ నిరసన తెలపాలని కోరారు. తాడిమెట్ల హత్యకు బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

కొనుగోలు చేస్తున్నట్లు నటించి బంగారం చోరీ

- భూపాలపల్లిలో పట్టుబడిన ఖమ్మం జిల్లావాసులు
- వివరాలు వెల్లడించిన భూపాలపల్లి డీఎస్పీ



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాములు

భూపాలపల్లి అర్బన్ : జ్యూయెలరీ షాపులో ఆభరణాలు కొనుగోలు చేస్తున్నట్లు నటించి.. బంగారం చోరీ చేసిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు భూపాలపల్లి డీఎస్పీ రాములు తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఖమ్మం జిల్లాకు చెందిన బొజ్జగాని దీనమ్మ, బొజ్జగాని నాగేంద్రమ్మ, మామిడి సాయిచరణ్.. రెండు నెలల క్రితం భూపాలపల్లిలోని సాయిమౌనిక జ్యూయెలరీ షాపునకు వచ్చారు. ఈక్రమంలో ఆభరణాలను కొనుగోలు చేస్తామని చెప్పి పరిశీలిస్తూ బంగారం చోరీ చేశారు. అనంతరం ఈనెల 4వ తేదీన మళ్లీ షాపులోకి వచ్చి చోరీకి యత్నించగా యజమాని నవీన్‌కుమార్ గమనించి పట్టుకునే క్రమంలో తప్పించుకున్నారు. దీంతో షాపు యజమాని సీసీ ఫుటేజీ ఆధారంగా ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈక్రమంలో గురువారం ఉదయం భూపాలపల్లి సమీపాన కమలాపూర్ క్రాస్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న వీరిని అదుపులోకి తీసుకుని విచారించడంతో జ్యూయెలరీ షాపులో చోరీ చేసింది తామేనని ఒప్పుకున్నారు. చోరీ అనంతరం కాళేశ్వరం వెళ్లి వస్తుండగా అస్తూ పోలీసులకు పట్టుబడిన వీరి నుంచి కారు, రూ.4వేల నగదు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచామని డీఎస్పీ తెలిపారు. ఈసమావేశంలో సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్సైలు శ్రావణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు



విద్యార్థి పిరుదులపై తేలిన వాతలు

కారేపల్లి: అల్లరి చేస్తుండడమే కాక హోంవర్కు సరిగ్గా చేయడం లేదని ఓ ఉపాధ్యాయుడు విద్యార్థిని చితకబాదిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఖమ్మం జిల్లా కారేపల్లికి చెందిన మాలోతు దేవ్‌సింగ్ కుమారుడు జయరామ్ స్థానిక నిర్మలా హైస్కూల్‌లో ఆరో తరగతి చదువుతున్నాడు. మూడు రోజుల క్రితం తరగతి గదిలో జయరామ్ అల్లరి చేస్తున్నాడని, హోమ్‌వర్క్ సరిగ్గా చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ కర్రతో విద్యార్థి వెనుక భాగంలో కొట్టగా పిరుదులపై వాతలు పడ్డాయి. అయితే, జయరామ్ విషయాన్ని ఇంట్లో చెప్పకుండా స్నానం తానే చేస్తానంటూ ఎవరినీ దగ్గరకు రానివ్వకపోవడంతో తండ్రి దేవ్‌సింగ్‌కు సందేహం వచ్చి గురువారం నిలదీశాడు. దీంతో ఉపాధ్యాయుడు కొట్టాడని చెప్పగా దేవ్‌సింగ్ పాఠశాలకు వచ్చి ప్రిన్సిపాల్ పెన్నీలాను నిలదీశాడు. ఉపాధ్యాయుడు పొరపాటు చేశాడని, మరోసారి పునరావృతం కాకుండా చూస్తామని సర్దిచెప్పి పంపించారు. ఈ విషయమై ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా విద్యార్థులను కొట్టడం సరైన పద్ధతి కాదని, మరోమారు జరగదని ఉపాధ్యాయుడితో విద్యార్థి తండ్రికి చెప్పించామని తెలిపారు. అలాగే, ఘటనపై ఎంఈఓ జయరాజు మాట్లాడుతూ పాఠశాల నిర్వాహకులకు నోటీసు ఇవ్వడమే కాక విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

నేటి నుంచి 'దళితబంధు' సర్వే

35 మంది ప్రత్యేక అధికారుల నియామకం

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గంతో పాటు బోనకల్ మండలాల్లో దళితబంధు లబ్ధిదారుల ఎంపికకు శుక్రవారం నుంచి సర్వే చేయనున్నట్లు కలెక్టర్ వీ.పీ.గౌతమ్ వెల్లడించారు. ఇటీవల జిల్లాకు పర్యటనకు వచ్చిన మంత్రి కేటీఆర్ సత్తుపల్లి నియోజకవర్గమంతటితో పాటు బోనకల్ మండలంలోని దళితులందరికీ పథకాన్ని వర్తింపజేస్తామని ప్రకటించారు. ఆతర్వాత కొద్దిగంటల్లోనే జీఓ కూడా విడుదలైంది. ఈ నేపథ్యాన గ్రామాల్లో సర్వే కోసం ప్రత్యేకాధికారులను నియమించగా... కలెక్టర్ గురువారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా వారితో సమీక్షించారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం సత్తుపల్లి నియోజకవర్గంలో 25,700 మంది, బోనకల్ మండలంలో 4,592 దళిత కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. ఆయా కుటుంబాల వద్దకు వెళ్లి సర్వే చేసేందుకు 35 మంది ప్రత్యేక అధికారులను నియమించినట్లు వెల్లడించారు. శుక్రవారం ఉదయం సర్వే ప్రారంభించాలని సూచించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్‌బాబు పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్ల నియామకంపై ఎమ్మెల్యే హర్షం

సత్తుపల్లి: సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రతీ దళిత కుటుంబానికి దళితబంధు వర్తింపచేసేలా జీఓ జారీ చేయడమే కాక సర్వే కోసం స్పెషల్ ఆఫీసర్లను నియమించడంపై సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హర్షం వ్యక్తంచేశారు. నియోజకవర్గంలోని అన్నిగ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యాన గ్రామసభలు ఏర్పాటుచేసి దళిత కుటుంబాల స్థితిగతులను తెలుసుకుంటారని ఆయన చెప్పారు. ఈసందర్భంగా దళితులు సర్వే సమయాన గ్రామాల్లో ఉండి అధికారులకు వివరాలు అందజేయాలని సూచించారు. కాగా, నియోజకవర్గంలోని దళితులందరికీ దళితబంధు అమలుచేయాలని నిర్ణయించిన సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

తెరపైకి మళ్లీ 'చెత్త' సమస్య...

డంపింగ్ యార్డ్‌పై స్థానికుల అభ్యంతరాలు

- బీసీ కాలనీ నుంచి వాహనాలు నడపొద్దంటూ ఆందోళన
- బుధవారం రాత్రి యార్డ్‌లో చెలరేగిన మంటలు
- వ్యాపించిన పొగతో ఇబ్బంది పడిన కాలనీవాసులు
- వాహనాలను అడ్డుకొని నిరసన తెలిపిన స్థానికులు



స్థానికుల ఆందోళనలతో నిలిచిపోయిన వాహనాలు (ఇన్‌సెట్) అర్ధరాత్రి డంపింగ్ యార్డ్‌లో మంటలతో కాలుతున్న వ్యర్థాలు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగరం విస్తరించడంతో నివాస గృహాలు, వ్యాపార సముదాయాలు భారీ సంఖ్యలో పెరిగాయి. వాటి నుంచి వెలువడే వ్యర్థాలు కూడా అదే స్థాయిలో వెలువడుతున్నాయి. కాగా, దశాబ్దాల కాలంగా నగరంలోని రాపర్తినగర్ టీఎన్జీవోస్ కాలనీ సమీపంలో నిర్వహిస్తున్న డంపింగ్ యార్డ్‌పై స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్‌తో వచ్చే సమస్యలకు చెక్ పెట్టేందుకు అధికారులు పలు రకాల చర్యలు తీసుకుంటున్నా.. అవి తమకు శాశ్వత పరిష్కారం చూపడం లేదని, సమస్య పునరావృతం అవుతుందంటూ ఆందోళనకు దిగారు. తాజాగా బుధవారం రాత్రి గుర్తు తెలియని కొందరు వ్యక్తులు డంపింగ్ యార్డ్‌లో నిప్పు పెట్టడంతో అర్ధరాత్రి సమయాన వ్యర్థాలకు మంటలు అంటుకొని పెద్ద ఎత్తున పొగ వ్యాపించి పలు ప్రాంతాలను చుట్టుముట్టాయి. దీంతో గురువారం ఉదయం టీఎన్జీవోస్ కాలనీ వాసులు, బీసీ కాలనీ వాసులు యార్డ్‌లోకి చెత్త వాహనాలు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో డంపింగ్ యార్డ్ సమస్య మరోసారి తెరపైకి వచ్చింది.

యార్డ్‌ను తరలించాలని ఆందోళనలు..

గత కొన్నేళ్లుగా రాపర్తినగర్ టీఎన్జీవోస్ కాలనీ సమీపంలో ఉన్న డంపింగ్‌యార్డ్‌ను తరలించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు ఆందోళనలు చేస్తూ వచ్చారు. రెండేళ్ల క్రితం డంపింగ్ యార్డ్‌ను నగరంలోని 1వ డివిజన్‌లోని ఓ ప్రాంతానికి తరలించగా.. అక్కడి వారు ఆందోళనలు చేయడంతో తిరిగి రాపర్తినగర్ ప్రాంతానికి తరలించారు. డంపింగ్ యార్డ్‌లో పొగలు రాకుండా, వ్యర్థాలు రోడ్లపై పడకుండా యార్డ్‌కు తరలించేలా అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే యార్డ్ ఇక్కడకు వచ్చిన నాటి పలు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, యార్డ్‌ను ఇక్కడ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు ఆందోళనలు నిర్వహించారు. పలుమార్లు చెత్త వాహనాలు అడ్డుకోగా.. అధికారులు సర్దిచెప్పి యార్డ్‌లోకి వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ఇక డంపింగ్‌యార్డ్‌లో దశాబ్దాలుగా పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించేందుకు కేఎంసీ ఆధ్వర్యాన బయోమైనింగ్ ప్రక్రియను చేపట్టారు.

యార్డ్‌తో ఇబ్బందులు..

డంపింగ్ యార్డ్‌లో చెత్తకు మంటలు అంటుకొని వచ్చే పొగతో ఊపిరి కూడా తీసుకోలేకపోతున్నామని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఇక డంపింగ్ యార్డ్‌కు చుట్టు పక్కల ఉన్న రాపర్తినగర్, బీసీ కాలనీ, టీఎన్జీవోస్ కాలనీవాసులు వ్యర్థాలను తీసుకెళ్లే వాహనాల నుంచి వచ్చే దుర్వాసనతో ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్‌లో మంటలు చెలరేగకుండా, పొగ వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వాహనాలను బీసీ కాలనీ మీదుగా కాకుండా వేరే మార్గంలో వాహనాలను తరలించాలని కోరుతున్నారు.



ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు

సెక్యూరిటీ ఏర్పాటు చేస్తాం..



డంపింగ్ యార్డ్‌లో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్లు తెలిసింది. చెత్తకు అంటున్న మంటలను ఆర్పేందుకు సిబ్బంది వెంటనే ఫైర్ ఇంజన్లతో అక్కడకు చేరుకున్నారు. డంపింగ్‌యార్డ్‌లో చెత్తకు నిప్పు పెట్టే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటాం. నిరంతరం యార్డ్‌ను పర్యవేక్షించేందుకు సెక్యూరిటీని ఏర్పాటు చేస్తాం. యార్డ్‌తో స్థానికులకు సమస్య రాకుండా చూసుకుంటాం.

– ఆదర్శ్ సురభి, కేఎంసీ కమిషనర్

నాలుగు గంటలు నిలిచిన వాహనాలు..

డంపింగ్‌యార్డ్‌లో బుధవారం రాత్రి వ్యాపించిన మంటలు వ్యాపించి పొగ కమ్మేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. యార్డ్‌లో మంటలను ఆర్పేందుకు ఫైర్ సిబ్బందికి చాలా సమయం పట్టడంతో పొగ ఆ ప్రాంతం అంతా దట్టంగా కమ్మేసింది. దీంతో స్థానికులు గురువారం ఉదయం బీసీ కాలనీ వద్ద డంపింగ్‌యార్డ్‌కు వెళ్లే చెత్త వాహనాలను అడ్డుకున్నారు. డంపింగ్ యార్డ్‌ను తరలించాలని, వాహనాలను ఈ మార్గం గుండా వెళ్లనీయమంటూ నినాదాలు చేశారు. స్థానికుల ఆందోళనకు సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ తదితర పార్టీల నేతలు మద్దతుగా నిలిచారు. దీంతో అధికారులు స్థానికులతో మాట్లాడి మరోసారి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటామని, వాహనాలను వెళ్లనివ్వాలని సూచించారు. ఆటోల వరకు బీసీ కాలని నుంచి అనుమతివ్వడంతో సిబ్బంది స్వచ్ఛ ఆటోలను బీసీ కాలనీ నుంచి, ట్రాక్టర్లను రామన్నపేట నుంచి డంపింగ్‌యార్డ్‌కు తరలించారు.